# స్కెచ్


# కొమ్మారెడ్డి సావిత్రి

**1950** ఏప్రిల్ లో కాకినాడలో నాట్యకళాపరిషత్తు జరిగింది.

దీనిప్రత్యేకత ఏమంటే, సుప్రసిద్ధ స్టేజి, సినిమా నటుడూ, ఇప్పుడు స్టేట్స్‌కౌన్సిల్ సభ్యుడూ అయిన పృధ్వీ రాజ్‌కపూర్ దానికి అధ్యక్షతవహించాడు. నాట్యకళా పరిషత్తులో ప్రదర్శించిన నాటకాలకు బహుమానా లిచ్చేటప్పుడు పృధ్వీరాజ్ ఒక పదమూడేళ్ళ పిల్లకు రెండు బహుమానా లిచ్చాడు. బెజవాడ నేషనల్ ఆర్ట్ థియేటర్స్‌వారు ఆడిన బుచ్చిబాబుగారి నాటకం "ఆత్మవంచన"లో ఈ పిల్ల బెంగాలీపిల్లపాత్ర ధరించి కొద్దిపాటి నృత్యంచేసివుండింది. ఈ నృత్యంచూసినమీదట పరిషత్తువారు ఈమెచేత అదే సమావేశంలో ప్రత్యేక నృత్యప్రదర్శనం పెట్టించారు. ఈమె నృత్యం చేస్తున్నంతసేపూ ఈమె "ఫుట్‌వర్క్" చూస్తూ ఉండిన పృధ్వీరాజ్ ఆమె నటనకూ, నృత్యానికీ వేర్వేరు బహుమానాలిస్తూ ఈమె నృత్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించాడు.

ఈమే నేటి సినీతార సావిత్రి. ఆనాటికి సావిత్రి సినిమా మొహం యెరగదు. రెండేళ్ళ అనంతరం ఈనాడు ఈమె నటించిన, నటిస్తున్న చిత్రాలసంఖ్య దాదాపు ఇరవై! ఈ అపూర్వ విజయం అకాశంనుండి సావిత్రి వొళ్ళో రాలిపడలేదు. నడుముకు తాడుకట్టి ఆమెనెవరూ పైకిచేదలేదు....

"చంద్రహారం"లో



1937 సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో సావిత్రి బెజవాడలో గాంధీనగరంలో పుట్టింది. ఆమెకు దాదాపు అక్షరాభ్యాసంతోబాటే నృత్యంలో ప్రవేశంకలిగింది. ఆమె 6-వ ఏట బడికిపోవటం ప్రారంభించింది. మరుసటి సంవత్సరమే ఆమె నృత్యం నేర్వనారంభించింది.

శిష్ట్లా పూర్ణయ్యశాస్త్రిగారు హరికథలు చెప్పటంలోనూ,
కూచిపూడి భాగవతాలలోనూ నిపుణుడు. ఆయన కొం
మంది ఆడపిల్లల్ని చేరదీసి వారికి నృత్యం నేర్పి ప్రదర
లిచ్చేవారు. ఆయన చేరదీసిన పిల్లల్లో ఏడేళ్ళ సావిత్రి
ఒకతె. రాధాకృష్ణ నృత్యనాటికను శాస్త్రిగారు స్వయ
రాసి అందులో సావిత్రిని కృష్ణపాత్రకు తరిఫీదు
సుశీల, రాజ్యం అనే పిల్లలుకూడా ఈ బృందం
వారు. వీరంతా తమ మొదటి ప్రదర్శనాన్ని బెజ
మోహన్ లైబ్రరీలో ఇచ్చారు. తరువాత
లోనూ, కొత్తగూడెంలోనూ, పాలకొల్లులో
నృత్యనాటికతాలూకు ప్రదర్శనాలు జరిగా
జరిగిన ప్రతిచోటా సావిత్రి ఒక కప్పో,
నమో కొట్టుకొచ్చింది.

ఈ ప్రదర్శనాల ఫలితంగా సావిత్రికి
పూర్తిగాకలిగి ఇంట్లో ప్రైవేటుగా
కూడా నేర్చుకోసాగింది.


తరువాత కొద్దికాలానికి ఈమె అగ
లిలో చేరి దాదాపు ఒకసంవత
పాల్గొన్నది. ఈ నాట్యమం

జగ్గయ్య, కె. వి. ఎస్. శర్మ మొదలైనవారు నటిస్తూ వుండేవారు. వీరి ప్రదర్శనలు ఆరింటిలో సావిత్రి పాల్గొన్నది.

ఈవిధంగా సంవత్సరం గడిచాక సావిత్రి సొంతాన నవభారత నాట్యమండలి ప్రారంభించింది. దీనికి కోట సుబ్రహ్మణ్య శర్మగారు నృత్య దర్శకుడు. ప్రత్యేకంగా ఆర్కెస్ట్రా ఉండేది. ఈ నాట్యమండలిలో సావిత్రితోబాటు సుశీల, సరోజ అనే పిల్లలుకూడా ఉండేవారు. వీరు ఆంధ్రలో అనేకచోట్ల విజయవంతంగా పది పన్నెండు ప్రదర్శనలిచ్చారు.

1950 నాట్యకళాపరిషత్తులో ఎన్. టి. రామారావు బావ మరిది పుండరీకాక్షయ్యగారి నిర్వహణకిందవున్న బెజవాడ నేషనల్ ఆర్ట్ థియేటర్‌వారు బుచ్చిబాబుగారి "ఆత్మ వంచన" ప్రదర్శించ నిశ్చయించి అందులో బెంగాలీపిల్ల పాత్రను సావిత్రికిచ్చారు. దానిపర్యవసానం మనకు తెలును.

ఈ పరిషత్సమావేశం జరిగిన మరుసటిమాసంలోనే—
నెల 12-వ తేదీన—గోకులకృష్ణా డిస్ట్రిబ్యూటింగు
సకుచెందిన కృష్ణమూర్తిగారు సావిత్రి ఇంటికి వచ్చి
ట్లో తాము తీస్తూండిన సంసారం చిత్రంలో రెండవ
అయిన కమలపాత్రను సావిత్రికి "ఆఫర్" చేశారు.
సావిత్రికి వచ్చిన రెండవ సినిమాఛాన్స్ అని
ఎందుచేతనంటే, అంతకుపూర్వమే—1949లో—
క్ష"లో వేశ్యపాత్రకు సావిత్రిని మద్రాసు పిలి
కప్ పెస్టుచెయ్యటమూ, ఎంతగా మేకప్‌తో
వటానికి ప్రయత్నించినా సావిత్రి ఆపాత్రకు
మూ, చివరకాపాత్రను లక్ష్మీకాంత నిర్వ
యిపోయింది.
న బయలుదేరి ఎక్స్‌ప్రెస్‌లో సావిత్రి
ట్రాక్టులమీద సంతకాలయిపోయాయి.
ధరించి పదిహేనురోజులు పనిచేసి
కూడా, రెండవసెట్ మీద పని
జు షూటింగు జరిగింది. సావిత్రి
భయపడుతోందనీ నిర్మాతలు



"శాంతి"లో




"ప్రతిజ్ఞ"లో →

నిశ్చయించారు: కమలపాత్ర పుష్పలతకిచ్చారు. సావిత్రి "సంసారం"లో మరొక చిన్నపాత్ర ధరించింది. ఆమెకు పోర్షన్‌లేదు. ఆమె కారులోతిరిగే అమ్మాయిలలో ఒకతెగా మనకు కనబడుతుంది; నాగేశ్వర్రావునుచూసి "నువు హీరో నాగేశ్వర్రావులా పున్నావే," అంటుంది. అంతే ఆమెవేషం.

సావిత్రి సినిమాలో అడుగుపెడుతూనే ఈ హంసపాదు పడటానికి కారణం లేకపోలేదు. "సంసారం" చిత్రం చూసినవారికి కమలపాత్ర గుర్తుకొస్తుంది. కమల పెద్ద హోదాగలది, ధనమూ, దర్పమూకలది, నాగేశ్వరరావు ధరించినపాత్ర పల్లెటూరువాడిది, అతను ఆమెనుచూసి భయపడి వెనక్కుతగ్గుతూంటే కమల మీదిమీదికి వస్తుంది. ఆ పాత్రల పారస్పర్యం అటువంటిది. ఇక నటులస్థితి చూస్తే సావిత్రిదృష్టిలో నాగేశ్వరరావు రాటుతేలిన నటుడు, తాను కొత్తగా సినిమారంగంలో ప్రవేశించిన అనుభవంలేని మనిషి; పైపెచ్చు యెన్నడూ పురుషులపక్కన నృత్యం కూడా చేసినదికాదు. ఒక మగవాడిపక్కన—అందులోనూ నాగేశ్వరరావుపక్కన—నటిస్తూ, మీదిమీదికిపోవటం ఆమెకు ఏమాత్రమూ సాధ్యంకాలేదు. కమలపాత్రను సావిత్రి పోషించలేకపోయింది. లోపం యెటువంటిదైనా సావిత్రికి ఈ తొలి అనుభవం చాలా ఆశాభంగం కలిగించినట్టు కనిపిస్తుంది. ఆమె ఇక మరి ఏసినిమా అవకాశంకోసమూ యత్నించలేదు. ఉండటంమటుకు మద్రాసులోనే ఉన్నది.

విజయసంస్థ తరపున కె. వి. రెడ్డిగారు "పాతాళ భైరవి" షూటింగు పూర్తిచేస్తున్నరోజులు. రెడ్డిగారికి "మాజిక్ పాలెస్" సెట్‌లో నృత్యం చెయ్యటానికి కొందరు కావలిసివచ్చారు. ఆయన సావిత్రి నృత్యం అదివరకే చూసివుండటంచేత ఆమెను ఒక నృత్యం చెయ్యమన్నారు. ఒప్పుకున్నది.




రేలంగినే అందరూ నమ్ముకున్నట్టున్నది "బ్రతుకుతెరువు"లో సి. హేమలత, శ్రీరంజని, రేలంగి, సూర్యకాంతం

ఈకారణంగా ఆమె వాహినీ స్టూడియో ఆవరణలో అడుగుపెట్టటం జరిగింది. ఇదే తన కళాజీవితంలో పెద్ద పరివర్తనకు పునాది అని సావిత్రి విశ్వాసం. ఏమంటే ఈవిధంగానే సావిత్రికి మొట్టమొదటిసారిగా చెప్పుకోదగిన పాత్ర—"పెళ్ళిచేసిచూడు"లో సావిత్రిపాత్ర—లభించింది. చాలామంది చిత్రనిర్మాతలు ప్రత్యక్షంగా నటులలో తాము చూడగలిగిన శక్తులనే విశ్వసిస్తారుగాని, వాటిలో గుప్తంగా ఉన్న శక్తులను అంచనా కట్టగలవారు అరుదు. అటువంటి నిర్మాతల కళ్ళపడేవరకూ ఆర్టిస్టుకు మంచి అవకాశం దొరకదు.

"పెళ్ళిచేసిచూడు"లో సావిత్రికి అటువంటి అవకాశం దొరికిందనటానికి రుజువేమిటంటే, "పెళ్ళిచేసిచూడు" పూర్తికాకపూర్వమే సావిత్రికి నాలుగు బుకింగులు—"ప్రియురాలు," "ఆదర్శం," "రూపవతి," "శాంతి"—లభించాయి. వీటిలో "శాంతి" "పెళ్ళిచేసిచూడు"కన్న ముందుగా రిలీజయిందికూడానూ.

సావిత్రికి ఈ బుకింగులు రావటానికి మరొక కారణం కూడా ఉంది. విజయవారు తమ చిత్రాలతాలూకు "రష్" లను గోప్యంగాపుంచరు, స్టూడియోకు వచ్చినవారినందరినీ చూడనిస్తారు. సావిత్రి తనపాత్రను బాగా పోషిస్తున్నదన్న మాట పొక్కటానికి ఇదే ముఖ్యకారణం. "విజయవారికి రెండో హీరోయిన్‌గా పనికివచ్చిన ఆర్టిస్టు మనకెందుకు పనికిరాకపోతుంది?" అన్న ధైర్యంకూడా కొందరు అవలంబించి ఉండవచ్చు. ఏమైన "పెళ్ళిచేసిచూడు"లో సావిత్రి సినిమాకళా జీవితం గట్టిగా ఆరంభమయింది. "పెళ్ళిచేసిచూడు" విడుదల అయినాక సహజంగా మరిన్ని



భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి "బ్రతుకుతెరువు"లో రేలంగి మీసందువ్వినా సూర్యకాంతంకు సమ్మకంకుదురుతున్నట్టులేదు!

బుకింగులు లభించాయి. ఇప్పుడు సావిత్రి ఎగ్రిమెంటు చేసివున్న చిత్రాలు జంపనవారి "మేనరికం," చక్రియావారి "సంక్రాంతి," వినోదావారి "దేవదాసు," పీపుల్స్‌వారి "పల్లెటూరు," ఎ. వి. ఎం. వారి "వదినె," శోభాపిక్చర్స్ (ఘంటసాల) వారి "స్వీట్‌హోం," హెచ్. ఎం. రెడ్డిగారి "ప్రతిజ్ఞ," విజయవారి "చంద్రహారం," నవయుగవారి "జ్యోతి," భాస్కర్‌వారి "బ్రతుకుతెరువు," ప్రసాద్ ఆర్ట్ వారి తొలిచిత్రం. ఇందులో "పల్లెటూరు," "సంక్రాంతి" పూర్తి అయిపోయాయి. ఒక్క జంపనవారి "మేనరికం" తప్ప మిగిలినవన్నీ చురుకుగా సాగుతున్నవే.

సరిఅయిన పాత్రదొరికి, తదితర నటులుకూడా సమర్థులుండి, మంచి కంపెనీ, ప్రతిభగల డైరెక్టరూ వుంటేనే గాని ఎగ్రిమెంటు చెయ్యగూడదన్న పట్టుదల సావిత్రికి లేకపోతే ఆమె ఈపాటికి ఇంకా ఎక్కువచిత్రాలలో బుక్ అయివుండును. ఏనటికూడా స్వయంగా రాణించలేదనీ, ఇతరనటుల ప్రభావంకూడా తనమీద ఉంటుందనీ సావిత్రి విశ్వాసం. ఒకనాడు—రెండేళ్ళక్రితం—"సంసారం"లో కమలపాత్రకు పనికిరాదనిపించుకున్న సావిత్రి ఈనాడు నాయికపాత్రలూ, వాంప్‌పాత్రలూ, "దేవదాసు"లో పార్వతి లాంటి బరువైనపాత్రలూ నటిస్తున్నదంటే ఆమె ఈ స్వల్ప కాలంలో యెంత నేర్చుకున్నదో మనం ఊహించవచ్చు. ఈ నేర్చుకోనటంలో ఆమెకు అపారమైన విశ్వాసంవుంది. తనపక్కనవుండే నటులు సమర్థులైతే తప్పనిసరిగా తన నటనకూడా పెరిగితీరుతుందని ఆమె విశ్వాసం. ఈ విశ్వాసం ఆమెకు చాలా లాభించిందనటానికి యెట్టిసందేహమూలేదు. కొందరు పైకివచ్చిన తారలు తామే చిత్రాన్ని మోసెయ్యగలమని బోర్లపడటం మనం చూస్తూనేఉన్నాం.

అనేక చిత్రాలలో నటించటంలో ఈమె కొన్ని ఇబ్బందులుపడుతోంది. కొద్దిమందితప్ప చిత్రనిర్మాతలు తమ నటులకు కథచెప్పరు, పాత్రను విడమర్చి చెప్పరు. ఏరోజు డయలాగ్స్ ఆరోజు ఇస్తారు. పాత్రను పోషించేభారం నటులకు వదలరు. డైరెక్టరు గట్టివాడైతే ఇదంత బాధ ఉండకపోవచ్చుగాని, నటించేమనిషికి తూకంగా నటిస్తున్నామన్న సంతృప్తిగాని, ఆత్మవిశ్వాసంగాని ఉండదు. మరొక ఇబ్బంది ఏమంటే అధిక సంఖ్యాకులైన చిత్రనిర్మాతలు తమ షూటింగు కార్యక్రమాన్ని ముందుగా తెలపరు. అనేక చిత్రాలలో పనిచేసేమనిషి ఒకరిపనితో మరొకరిపని సమన్వయించే అవకాశం వుండదు. అట్లా ముందుగా షూటింగ్ ప్రోగ్రాం ఇవ్వగల కంపెనీలను మూడింటినే సావిత్రి వేళ్ళమీద లెక్కిస్తుంది.

తెలుగుతారలలో అంజలీదేవి అంటే సావిత్రికి చాలా అభిమానం, ఆమెను తన ఆదర్శంగాకూడా భావించేది. తన నృత్యప్రదర్శనాలలో అంజలీదేవి సినిమానృత్యాలను అనుకరించేది. ముఖ్యంగా ప్రతిభావారి "బాలరాజు"లో "తీయని వెన్నెలరేయి" అనే పాటకు అంజలీదేవిచేసిన నృత్యాన్ని సావిత్రి తన ప్రదర్శనాలలో ఆకర్షవంతంగా చేసేది. ఒకవేళ ఆమెచెయ్యకపోతే ప్రేక్షకులు పట్టుబట్టి ఆమెచేత చేయించేవారు. కొన్ని తమిళచిత్రాలలో అంజలీదేవి వేదాంతం రాఘవయ్యగారి నృత్య దర్శకత్వంకింద చేసిన నృత్యాలనుగురించి సావిత్రి ఇప్పటికీ ఘనంగా చెబుతుంది.

హిందీ నటులలో నర్గీస్, దిలీప్‌కుమార్‌లను చూస్తే సావిత్రికి యెక్కువ అభిమానం. విజయావారు "పెళ్ళిచేసి చూడు"నూ, రోహిణీవారు "గృహలక్ష్మి"నీ హిందీలో తయారుచేసినరోజున సావిత్రి హిందీతారల జాబితాలో చేరిపోతుంది. అప్పుడీమెనుగురించి హిందీతారలు ఏమనుకుంటారో మనం తెలుసుకోవచ్చు.

సావిత్రి ఇంకా చిన్నపిల్ల. కొత్తతారల అవశ్యకత జాస్తిగా వున్నసమయంలో ఈమె రంగంలోకి అడుగు పెట్టింది. ఇదేతరుణంలో సినిమారంగ ప్రవేశంచేసిన మరి ఇద్దరు ముగ్గురు పిల్లలు తమకు దొరికిన అవకాశాలను సరిగా వినియోగించుకోలేక పోయినారు; సావిత్రి వినియోగించుకోగలిగింది. వారు తారాపథాన్ని అందుకోలేక పోయారు, ఈమె అందుకున్నది. ఈ కారణంచేత, ఈమె పైకిరావటానికి కేవలం అదృష్టమే తోడ్పడిందనటానికి లేదు. ఈమెలో స్వతహాగావున్న శక్తిసామర్థ్యాలేగాక ఈమె తండ్రి చౌదరిగారి క్రమశిక్షణకూడా ఈమె అభివృద్ధికి తోడ్పడుతున్నదనటానికి సందేహంలేదు. ఈమెకు మంచి భవితవ్యం వున్నది.